## సిపిఆర్ గురించి అందిరికీ అవగాహన ఉండాలి

యోగా, ప్రాణాయామాన్ని కళాశాలల్లో ఒక తరగతిగా నిర్వహించాలి

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

4 లో




# మనం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్

గురువారం | 9 | మార్చి | 2023 | పేజీలు : 8


## శ్రీరామనవమి నుంచి గర్భిణీలకు
# ఉచిత న్యూట్రిషన్ కిట్‌లు

**మహిళల్లో చైతన్యం రావాలి**

**సిజేరియన్ డెలివరీలు తగ్గాలి**

**మంత్రి హరీష్‌రావు**

**- ఆరోగ్య మహిళ, న్యూట్రిషన్ కిట్స్,**

**వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన మంత్రి**



కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందనే ధ్యేయంతో ఈ శ్రీరామనవమి నుండి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్ మార్క్ ఫెడ్ ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా వేడుకల్లో మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణలోని 50శాతం మంది మహిళలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో,ఆరోగ్య సమస్యను భర్తకు చెప్పుకోలేక చిన్న సమస్యను పెద్దగా చేసుకుంటున్నారు అన్నారు. కెసిఆర్ కిట్ తో గర్భిణీలకు విశేషమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 13 లక్షల మంది లబ్ధిదారులకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశామని, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమ్మకంతో 30 నుండి 63 శాతానికి పెరిగాయన్నారు. మహిళా ఆరోగ్యం పేరుతో మహిళలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే చికిత్స అందిస్తుందన్నారు. మెరుగైన సేవల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 8 రకాల సమస్యలకు 8 వార్డులను ఏర్పాటు చేశామని, చికిత్స కోసం వచ్చిన మహిళలు పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని అన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. త్వరలోనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మార్ఐ స్కానింగ్ మిషన్ అందుబాటులోకి తీసుకు వస్తామని,సమస్య పెద్దది కాకముందే మహిళలు ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలన్నారు. తల్లి బలంగా ఉంటే బిడ్డ బలంగా ఉంటుందని,బిడ్డ బలంగా ఉంటే... తెలంగాణ బలంగా ఉంటుందని, తెలంగాణ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నారు. గర్భం దాల్చిన మూడు నుంచి నాలుగు నెలల్లో ఒక కిట్టు,ఆ తర్వాత ఏడో నెలలో మరో కిట్టు,మొత్తం తొమ్మిది నెలల్లో ఒక గర్భిణీకి రెండు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తామని తెలిపారు.ఈ న్యూట్రిషన్ కిట్లలో నెయ్యి ప్రోటీన్ ఖర్జూరాలు చిక్కీలు, టానిక్కులు గోళీల తోపాటు బలవర్ధకమైన ఆహార పదార్థాలు ఉంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం 6 లక్షల మంది గర్భిణి స్త్రీలకు రెండు న్యూట్రిషన్ కిట్లను అందిస్తాం అన్నారు. మహిళలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న వడ్డీ లేని రుణాలను సీఎం కేసీఆర్ ఈరోజే విడుదల చేశారన్నారు. మొదటి దశలో 750 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మీ మీ ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రెండవ దశ రుణాలను 3,4 నెలల తర్వాత అందజేస్తామన్నారు. ఓవైపు తెలంగాణ ప్రభుత్వం న్యూట్రిషన్ పాలసీ పేరుతో కార్యక్రమాలు చేపడుతుంటే... మరోవైపు బిజెపి ప్రభుత్వం పార్టిషన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. పేదల గురించి ఆలోచించే ప్రభుత్వం బిఆర్ఎస్ ది అన్నారు. తెలంగాణలో పుట్టిన బిడ్డనుండి కాటికి కాలు చాచిన వృద్ధుడి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం అడుగడుగునా ఆలోచించే ప్రభుత్వం బిఆర్ఎస్,సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. గత ప్రభుత్వాల హయాంలో తాగునీటి కోసం మహిళలు నీటి యుద్ధాలు చేసిన రోజులుండేవని,కానీ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ప్రతి

మిగతా 2లో..

## తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం

6 లో

అమెరికా పర్యటనలో మంత్రి కొప్పుల



## మహిళలకు కెసిఆర్ గొప్ప కానుక
# ఆరోగ్య మహిళా పథకం

గొప్ప కార్యక్రమాన్ని కరీంనగర్‌లో ప్రారంభించడం శుభసూచకం

భవిష్యత్‌లో మరిన్ని మహిళా ఆస్పత్రులు

మంత్రి తన్నీరు హరీష్‌రావు

ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించిన మంత్రి

6 లో



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం




జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు రావి కంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్‌లు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ అనిత రెడ్డితో పాటు మహిళా సిబ్బందిని శాలువాలు, షీల్డులతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్మకు కారణమైన స్త్రీ నీ గౌరవించడం మన సంప్రదాయమని గౌరవించని వారు అసలు మనుషులే కాదన్నారు. నేటి సమాజంలో మగవారితో పాటు సమానంగా పనిచేస్తూ సమాజంలో తమ ఆధిక్యతను చాటుకొని మహిళలు మగవారితో సమానంగా విజయం సాధిస్తారని నిరూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు శ్రీనివాస్, తంగళ్ళపల్లి రాయ భాస్కర్, గౌరిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్లలో ఘనంగా మహిళా దినోత్సవం



మెట్‌పల్లి, మార్చి 8 (మనం న్యూస్): మండలంలోని వెల్లుల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోపని చేస్తున్న అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఐకెపి ఆర్పిలు, పారిశుద్ధ సిబ్బందిని సర్పంచ్ శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం రజని మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతిరోజు ప్రజలు, కుటుంబ సభ్యులు మహిళలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, ఏఎన్ఎం ప్రభా, ఆశ వర్కర్లు లక్ష్మి, లావణ్య, స్వప్న, విన్యశ్రీ, అంగన్వాడీ టీచర్లు లత,రాధిక, ఉమా, ఐకెపి ఆర్ పి లు సునంద, స్వరూప, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు



ఇల్లంతకుంట, మార్చి 8 ( మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్ద లింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ గన్నేరం నర్సయ్య, వైస్ చైర్మన్ ఉత్కం శ్రీనిధి, ఉపాధ్యాయులు రామ లింగారెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి నుంచి గర్భిణీలకు

# ఉచిత న్యూట్రిషన్ కిట్‌లు

మొదటి పేజీ తరువాయి..

ఇంటికి శుద్ధమైన తాగు నీటిని... నల్లా ద్వారా నేరుగా వంటింట్లోకి సరఫరా చేస్తుందని, తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో భూమికి బరువయ్యే వంటలు పండుతున్నాయని, పండిన ప్రతి గింజను మంత్రి గంగుల కమలాకర్ కొనుగోలు చేస్తున్నారన్నారు.వ్యవసాయం అంటే తంటా అనే పరిస్థితి నుండి వ్యవసాయమే పండుగ అనే పరిస్థితికి వచ్చిందన్నారు. నీరు ఫుల్ కరెంట్ ఫుల్ టోటల్ గా తెలంగాణ పవర్ ఫుల్ అయిందన్నారు.తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలంటూ ఇతర రాష్ట్రాల్లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారని,లేకపోతే తమను తెలంగాణలో కలపాలని కోరుతున్నారు. కరీంనగర్లో ఈ సంవత్సరం నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ని ప్రారంభిస్తామని,కరీంనగర్ లో ప్రైవేట్ మెడికల్ కాలేజీ ఉందని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇవ్వమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొండి చెయ్యి చూపితే... 500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దిఅన్నారు.మాకు కూడా ప్రభుత్వ మెడికల్ కాలేజీ కావాలని పట్టు బట్టి సాధించిన ఘనత మంత్రి గంగులకు దక్కుతుందన్నారు.ముహూర్తాల పేరుతో సిజిరియన్ చేపిస్తే అది తల్లికి ఇటు బిడ్డకు నష్టాన్ని చేకూరుస్తుంది అవసరమైతే తప్ప నార్మల్ డెలివరీ ఉత్తమని అన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఆడబిడ్డ కళ్ళల్లో ఆనందం చూడాలని ఆరోగ్య మహిళ అనే అద్భుతమైన పథకం చెపట్టినన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు. ఈ పథకాన్ని కరీంనగర్ గడ్డ నుండి ప్రారంభించడం ఆనందంగా ఉందని, ప్రపంచంలోని ఏ దేశంలో కూడా అమలు చేయని గొప్ప పథకమన్నారు. ఒక్కరోజు కాదు ప్రతిరోజు మహిళా దినోత్సవం కావాలన్నారు. మహిళా సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారు. నిరుపేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణ లక్ష్మి పథకం... తొలిచూరు కాన్పు కోసం సీఎం కేసీఆర్ కిట్టు లాంటి గొప్ప గొప్ప పథకాలను అమలు చేస్తున్నారు. పక్కనే ఎల్ఎండి ఉన్న తాగునీరు రాని రోజులు ఉండేవి, కానీ ఇప్పుడు ప్రతిరోజు నీటి సరఫరాతో పాటు కోట్లాది రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఆడబిడ్డలను ఆనందంగా ఉంచాలని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని,గొప్ప గొప్ప పథకాలు చేపడుతున్న సిఎం కెసిఆర్ కు దీవెనలు ఇవ్వాలన్నారు. కేకును కట్ చేసి సంబరాలు ఉత్సవాల్లో భాగంగా




పలు స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. 965 స్వశక్తి సంఘాలకు17.45 కోట్ల రూపాయలు, 8వేల469 మందికి 684.75 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు, శ్రీనిధి ద్వారా 4వేల86 మందికి 62 కోట్ల రూపాయల విలువూన చెక్కులను అందజేశారు. మెప్మా ద్వారా16వేల309 కోట్ల 49 లక్షల రూపాయలు, 50,000 సహాయ బృందాలకు ఐదు కోట్లు శ్రీనిధి ద్వారా లబ్ధిదారులకు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జడ్పీ సీఈఓ ప్రియాంక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జవేరియా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రత్న మాల, డిఆర్డిఏ శ్రీలత, డి సి ఓ శ్రీ మాల, డిఎమ్ఓ పద్మావతి, రిసోర్స్ పర్సన్స్ లకు చీర సారతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, నగర మేయర్ సునీల్ రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్,సుంకే రవిశంకర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రతి మహిళ ఆర్థిక సాధికారతను సాధించాలి
### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, మారి ్చ08(మనం న్యూస్) : అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహిళ ప్రతిబోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లక్ష్మీ పంక్షన్ హాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని గత మూడు రోజులుగా నర్విహించబడుతున్న ఆటల పోటీలు, పాటల పోటీలు, నృత్యా పోటీలలో రామగుండం నియోజకవర్గంలోని వేలాది మంది మహిళలు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ప్రతిబోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ హాజరై మాట్లాడారు.





సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమ కోసం అనేక విధమైన పథకాలను రూపకల్పన చేస్తున్నారన్నారు. ఇందులో బాగంగానే నేటి మహిళా ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల ఆరోగ్యాలకు సంరక్షకుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచారన్నారు. ఆరోగ్యలక్ష్మీ పేరిట 100క్లీనిక్‌లనుఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని కాంక్షిస్తూ విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి కుట్టు శిక్షణ, మగ్గం ఫ్యాషన్ డిజైనర్, భ్యూటీషియన్ కోర్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు సుమారుగా 5వేల మంది మహిళలు శిక్షణ పొందారని ఆయన పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌తో పాటు బ్యాంకులింకేజీ రుణాలను ఇప్పించడం జరిగిందన్నారు. ప్రతి మహిళా ఉన్నతంగా ఆలోచన చేసినప్పుడే కుటుంబం ఉన్నస్థాయికి చేరుకుంటుందని, ప్రతి మహిళా ఆర్థికంగా ఎదుగుతుందని గుర్తు చేశారు.

# ప్రభుత్వ హాస్పిటల్లో ఉద్యోగం...
# సేవలేమో ప్రైవేట్ హాస్పిటల్‌లో

- పోస్టింగ్ ములుగులో.. ఉద్యోగం చేసేది హుజరాబాద్‌లో
- మద్యం మత్తులో వైద్యం చేసిన ఘనుడు.. వ్యక్తి మృతి



జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్):సారు చేసే ఉద్యోగం సర్కారు దవాఖానాలో.. సేవలు చేసేది మాత్రం తమ సొంత దవాఖానాలో.. సర్కారు దవాఖానాకు వచ్చిన కేసులన్నింటిని తన సొంత ఆస్పత్రికి తరలించుకుంటూ కోట్లకు పడగలెత్తుతూ మద్యం మత్తులో వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రాణాలు తీస్తున్న సదరు డాక్టర్ నిర్వాకాన్ని పట్టించుకునే నాధుడే లేడు . జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మమతా హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ లీలలు అన్నీ ఇన్ని కావు... సారు పోస్టింగ్ ములుగు జిల్లా కేంద్రంలో అయితే సేవలందించేది మాత్రం హుజూరాబాద్ సర్కారు దవాఖానాలో.. మెరుగైన వైద్యం అందిస్తామని నమ్మబలుకుతూ జమ్మికుంట పట్టణంలోని తన సొంత మమతా హాస్పిటల్ లోకి రోగులను పంపిస్తున్నాడు. హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్, కరీంనగర్, హైదరాబాదు లాంటి నగరాలకు పంపించాల్సింది పోయి అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందని రోగుల బంధువులకు కల్లబొల్లి మాటలు చెబుతూ తమ సొంత ఆస్పత్రి అంబులెన్సులను ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉంచి జమ్మికుంట ఆసుపత్రికి తరలించడం గమనార్హం. ఇంత జరుగుతున్న జిల్లా వైద్యాధికారులు మాత్రం పట్టించుకున్న దాఖాలాలు లేవు.

మెరుగైన వైద్యం కోసమని వచ్చిన రోగి ప్రాణాన్ని గాలిలో కలిపిన ఘనుడు ....

సైదాపూర్ గ్రామానికి చెందిన ధోనికేన మొగిలి (58) పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన కుటుంబ సభ్యులు ఆరవ తారీకు హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా అక్కడ తూతూ మంత్రంగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యుడు సుధాకర్ మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి వెళ్లాలని చెప్పకుండా తన సొంత ఆస్పత్రి అయిన జమ్మికుంట పట్టణంలోని మమతా హాస్పిటల్ కు తీసుకు వెళ్లాల్సిందిగా సూచించాడు. దీంతో ప్రాణాలు దక్కించుకోవాలని ఆలోచించిన బంధువులు హుటాహుటిన జమ్మికుంట మమత ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మూడు రోజులపాటు రోగిని పరిశీలనలో ఉంచి మెరుగైన వైద్యం అందిస్తామని దానికి రోజుకు 40,000 వరకు ఖర్చు అవుతుందని బేరసారాలాడి వైద్యం మొదలుపెట్టినట్లు మృతుని కుటుంబీకులు తెలిపారు. ఏడవ తేదీన హోలీ పండుగ సందర్భంగా సదరు వైద్యుడు హోలీ పండుగ నిర్వహించుకొని తన మిత్ర బృందంతో పార్టీ పూర్తి గావించి మద్యం మత్తులో తూలుతూ వచ్చి మొగిలి కి వెంటిలేషన్ సరిచేస్తున్నానంటూ ప్రాణాలను గాలిలో కలిపారని మృతుని బంధువులు పేర్కొన్నారు. మద్యం మత్తు దిగిన తర్వాత వచ్చి పరీక్షించిన వైద్యుడు మొగిలి మృతి చెందినట్లు తెలిపారని చెప్పారు. గతంలో కూడా మమతా హాస్పిటల్ లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్న ఉన్నతాధికారులు సరి చప్పుడు కాకుండా బెర సారాలాడి పంపియడమే తప్ప సదరు వైద్యుని పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం .ఇప్పటికైనా మరిన్ని ప్రాణాలు గాలిలో కలవకముందే ఇలాంటి నిర్లక్ష్యపు వైద్యులపై తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం స్థానికులు పేర్కొంటున్నారు.



## శ్రీ రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# మహిళా దినోత్సవం



కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్): శ్రీ రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన, మున్సిపల్ మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఊకంటి సంపతికుమారి, సభ్యులు సరళ, సంగీత, నరహరి లక్ష్మారెడ్డి, ఆర్ఎస్‌పి.రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సన్మాన గ్రహీతలు డాక్టర్ ఎండి.నజియా, ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మమత, కవిత, సరిత, సామాజిక సేవకురాలు అంజలి, 56వడివిజన్ మున్సిపల్ మహిళా కార్మికులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.

## ఆడబిడ్డల వివాహాలకు లగిశెట్టి శ్రీనివాస్ చేయూత



సిరిసిల్ల టౌన్, మార్చి 8 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆడబిడ్డల వివాహాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ చేయూతనందించారు. తంగళ్లపల్లి ఇందిరానగర్ గ్రామానికి చెందిన చెర్ల అంబయ్య, జగదాంబల కూతురు రచనతో పాటు, టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీకి చెందిన వంగ శ్రీనివాస్, చంద్రకళల కూతురు సౌమ్య వివాహం సందర్భంగా బుధవారం పుస్తె, మట్టెలు. గాజులు, పట్టు చీర ఆందించి వారికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ పాఠశాలలో
# ఘనంగా మహిళా దినోత్సవం



కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్): నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరిక్రిష్ణ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ సరస్వతి దేవి లక్ష్మీదేవి నెలకొంటుందన్నారు. పాఠశాలలో అధిక శాతం మహిళా ఉపాధ్యాయినులు బోధిస్తూ పిల్లల ఉన్నతికి కృషిచేస్తూ అనునిత్యం వారి సేవలు పాఠశాలకు, పిల్లలకోసం అందిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుకొని ముందంజ వేస్తున్నారు అని కొనియాడారు. మహిళలు తల్లిగా, చెల్లిగా, భార్యగా విధులు నిర్వర్తిస్తునే ఉద్యోగాలు చేస్తూ ఇంటిలో, సమాజంలో మగవారికి ధీటుగా ఉంటున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్స్ వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరి క్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

## అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో...
## వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 8 (మనం న్యూస్): అమ్ము స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు వంట చేస్తూ, వారిని సొంత వ్యక్తుల్లా చూసుకుంటోన్న ఆస్రా సుల్తానా అనే మహిళను ఘనంగా సత్కరించారు. తదనంతరం నగరంలోని జ్యోతినగర్ పరిధిలో విధులు నిర్వహిస్తోన్న మున్సిపల్ మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో మహిళ పాత్ర, ప్రాధాన్యత వెలకట్టలేనిదన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటిని నడిపించడమే కాదు, దేశాన్ని, ప్రపంచాన్ని సైతం ప్రభావితం చేయగలమని ఎందో మహిళలు చాటి చెబుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, అందులో మహిళా కార్మికులు చేస్తోన్న కృషి అభినందనీయమన్నారు. కరీంనగర్‌ను స్వచ్ఛభారత్ లో ముందుంచడానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



శంకరపట్నం, మార్చి 8 (మనం న్యూస్): కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూరు నియోజకవర్గ బహిరంగ సభ ఇంచార్జి చిలుక మధుసూధన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండలం కేంద్రంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోపుగోని బస్వయ్య అధ్యక్షతన బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం అయిన నేపధ్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్తల హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ హాస్పిటల్‌లో అత్యుత్తమ వైద్య సేవలు అభినందనీయం

## : డాక్టర్ బిఎన్.రావు

## ఉమెన్స్ క్యాన్సర్ క్లినిక్ ప్రారంభోత్సవం

కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ హాస్పిటల్‌లో అత్యుత్తమ సేవలందించడం అభినందనీయమని ఐఎంఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బిఎన్.రావు అన్నారు. అన్ని రకాల వైద్యాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ విశిష్టస్థాయిలో సేవలందిస్తు న్నారని ఆస్పత్రి నిర్వాహకులను అభినందించారు. కరీంనగర్ లోని ఆదర్శ హాస్పిటల్ లో నూతనంగా ఉమెన్స్ క్యాన్సర్ క్లినిక్ ను హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన బృందం, ఆదర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో



డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎన్. రావు మాట్లాడుతూ ఆదర్శ హాస్పిటల్ లో క్యాన్సర్ కు సంబందించిన అన్ని రకాల అత్యుత్తమ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, వీటిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆదర్శ హాస్పిటల్ ముందుకు సాగుతుందన్నారు. ఆస్పత్రిలో క్యాన్సర్ సంబంధించిన సేవలు అందించడం అభినందనీయమ న్నారు. ఆదర్శ హాస్పిటల్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన మాట్లాడుతూ ప్రజలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో తమ హాస్పిటల్ ముందుంటుందనిన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేందుకు ప్రత్యేకంగా క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఆదర్శ హాస్పిటల్ ను జిల్లాలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా నిలపడమే తమ లక్ష్యమని, దానికి సంబంధించిన అన్ని రకాల వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ నేపధ్యంలోనే ప్రత్యేకంగా ఉమెన్స్ క్యాన్సర్ క్లీనిక్ ను ప్రారంచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కరీంనగర్ జిల్లా ఎఫ్.ఒ.జి. ఎస్ ఐ అధ్యక్షులు డాక్టర్ పి. చంద్రమతి .ప్రత్యేక ఆహ్వానితులుగా, జిల్లా ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ పి.రామ్ కిరణ్. జిల్లా కార్యదర్శి డాక్టర్ జి.వెంకట్ రెడ్డి, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీధర్ చెట్ల, డాక్టర్ జాన్సిలక్ష్మి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ మానస తేజస్విని, డాక్టర్ ఆడెపు మానస, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కవితారెడ్డితో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

**: ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు:**

ఆదర్శ హాస్పిటల్లో మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన, డాక్టర్ అరుణ్ కటారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం



చారు. ఈ సందర్భంగా వంశి చేతన మాట్లాడుతూ ఒక స్త్రీ అమ్మ గా, సోదరిగా, భార్యగా ఎన్నో రకాల శ్రమను పంచుతూ జననం, గమనం, సృష్టికి కర్తవు తానే అయి సమాజంలో గౌరవాన్ని పొందుతుందన్నారు. సమాజంలో స్త్రీ కి ఉన్న గౌరవం సృష్టిలో ఎవరికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ మానస తేజస్విని మెతుకు, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆడెపు మానస, పిల్లల వైద్య నిపునులు డాక్టర్ పవిత్ర రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమన్న గుట్ట ఘాట్ రోడ్డకు

# రూ.పది కోట్లు విడుదల

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మల్లాపూర్, మార్చి 8 (మనం న్యూస్): మండల కేంద్రంలోని సోమన్న గుట్ట దేవాలయ ఘాట్ రోడ్డుకు 10 కోట్ల రూపాయల నిధులు విడుదలైనట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో నిధులు అందిస్తోన్నట్లు తెలిపారు. ఇప్పటికే యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కొమురవెల్లి మల్లన్న దేవాలయం ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ఘాటు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలులో ముందు వరుసలో ఉందన్నారు.

## యువకుడి అంత్యక్రియలకు హాజరై..

## పాడె మోసిన బల్మూరి



జమ్మికుంట రూరల్, మార్చి 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన తిరుపతి అనే యువకుడు ఆకస్మాత్తుగా గుండె నొప్పితో మరణించగా, ఆయన అంత్యక్రియలకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బల్మూరి వెంకటనర్సింగరావు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా యువకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన వెంకట్, పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా ఆసరాగా ఉంటామని తెలిపారు.

# సిపిఆర్ గురించి అందిరికీ అవగాహన ఉండాలి

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): మారుతున్న మనిషి జీవనవిధానంతో అతిచిన్న వయస్సులో గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతు వారిని కాపాడే తక్షణ తరుణోపాయం సిపిఆర్ విదానం గురించి అందరు అవగాహనను కలిగి ఉండాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి సౌజన్యంతో నిర్వహించనున్న కార్డియాక్ హెల్త్ స్క్రీనింగ్, మీ గుండే పదిలం కార్యక్రమంలో హరీష్‌రావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా తరువాత ఆరోగ్య పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుని కార్డియాక్ అరెస్ట్, హర్ట్ అటాక్ వంటి హృద్రోగ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. మనతోనే ఉండి గుండె సంబంధిత సమస్యతో కుప్పకూలే వారిని తక్షణం రక్షించడంలో భాగంగా వారిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌కు సమాచారమివ్వడమే కాకుండా సిపిఆర్ విధానం ద్వారా చాతిపై భాగంలో నొక్కడం, నోటి ద్వారా శ్వాసను అందించడం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒక్కప్పుడు వయస్సు పైబడిన వారికి మాత్రమే వచ్చే హృద్రోగ సమస్యలు ఇప్పుడు 18 సంవత్సరాల పిల్లలు కూడా చనిపోతున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులను జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కోకుండా, కళాశాల స్థాయి 18 సంవత్సరాల మొదలుకొని 40 సంవత్సరాల వరకు గల విద్యార్థులకు ఐఎంఏ సహాకారంతో ఉచితంగా గుండే స్క్రీనింగ్, ఈసిజి మరియు 2డి ఎకో వంటి గుండే పరీక్షలు నిర్వహించడంతో పాటు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను కూడా ఇవ్వతలపెట్టిన రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు ఈ సందర్బంగా అభినందనలు తెలియజేశారు. ఈ తరహా కార్యక్రమం దేశంలోనే ప్రప్రథమమని కొనియాడారు. కళాశాలు యోగా, ప్రాణాయామం ప్రతిరోజు క్లాసులలో బాగంగా నిర్వహించాలని, తద్వారా పిల్లలు మానసిక ఒత్తిడిని, సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలొ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాకింగ్ వలన కూడా ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరుచుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల కొరకు ప్రత్యేక కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి కంటి పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కొన్ని రకాల సూచనలను అందిస్తు హర్ట్ అటాక్ వస్తే, ఎటువంటి సూచనలు ఇవ్వకుండా కొన్ని సెకన్లలోనే మనిషిని కుప్పకులేలా చేసిది కార్డియాక్ అరెస్ట్ అని అన్నారు. ఈ కార్డియాక్ అరెస్ట్ కారణంగా కొన్ని నెలల క్రితం వాకింగ్ కు వెల్లిన వారి సోదరుడు చనిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. తన వద్ద ఖరీదైన వైద్యం చేయించుకునే స్థాయిలో ఉన్నప్పటికి ఎమిచేయలేని పరీస్థితి ఎదురైదని తెలిపారు.

ఈ మధ్య కాలంలో చిన్నవయస్సు వారు కూడా గుండే సమస్యల తో చనిపోతున్నారని, అలాంటి పరీస్థితులు మనం ఎదుర్కోకూడదనే జిల్లాలోని ఐఎంఏ సహాకారంతో గుండే పరీక్షలను నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో మొదట హర్ట్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని వచ్చే రీపోర్టుల అదారంగా అవసరాన్ని బట్టి ఈసిజి, 2 డి ఎకో వంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, సమస్యలను బట్టి కొన్ని రకాల మందులను పూర్తి ఉచితంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో కళాశాల స్థాయి విద్యార్థులకు, ఆ తరువాత వాకింగ్ కేంద్రాలు, జనసముహ ప్రాంతాలు, ప్రదాన కూడళ్లలో మిగతావారికి పరీక్షలను నిర్వహించుకునేలా ప్రణాళికలను రూపొందించుకొవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, నగర మెయర్ వై. సునీల్ రావు, మానకొండుర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా మాతృ పాద పూజ

జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో బుధవారం మాతృ పాద పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది మాతృమూర్తులు పాల్గొనగా, వారికి పిల్లలు పాదపూజ చేసి తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మాతృమూర్తులకు మన సంస్కృతి సంప్రదాయాలు పండుగల పైన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ లో భారత్ మాత, సరస్వతి మాత, రుద్రమదేవి, భూమాతలుగా నాలుగు టీంలను ఏర్పాటు చేసి మాతలందరూ కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క పాత్ర ఎంతో ఉన్నతమైందన్నారు . ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులు గుండా



తిరుపతయ్య, ప్రబంధకారిని కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు గర్రెపల్లి నిరుపారాణి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు, పోషకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చదువు ద్వారానే ఏదైనా సాధ్యం**

**మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి**

**ఉన్నత చదువులతో మహిళల ఆర్థిక ఎదుగుదల**

**రామగుండం సీపీ ఆర్.రాజేశ్వరీ**

**-ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**







పెద్దపల్లి, మార్చి 08(మనం ప్రతినిధి): రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళ సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ మహిళా గ్రూపులకు వడ్డిలేని రుణాలను మంజూరు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు రూ.16కోట్ల నిధుల కేటాయింపు చేశారన్నారు. మహిళలను ఉన్నత చదువులతో ఆర్థిక ఎదుగుదల జరుగుతుందన్నారు. మహిళలు వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చదువులో ముందుండాలని సూచించారు. మహిళలకు చదువు శిరోభూషణంగా 100ఆభరణాలతో ఆలంకరించిన సౌభాగ్యవతిగా నిలుపుతుందన్నారు. ఇంటి బాధ్యతలన్నీ చేపట్టి విద్యావంతులను చేసి కుటుంబాన్ని పోషించే మహిళగా ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సృష్టికి మూలమైన అమ్మను అమ్మగా పూజించడం గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. రామగుండం కమీషనర్ రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ మహిళా ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగిపోవాలని అన్నారు.మహిళా దినోత్సవం రోజున తల్లితండ్రులను, చదువునేర్పిన గురువులను, ప్రతి ఒక్కరిని గుర్తుచేసుకోవాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇంత మంది మహిళలు ఈకార్యక్రమానికి హాజరు కావడం చూస్తే ఆప్రాంత మహిళల్లో ఎంత చైతన్యం ఉందో అర్థమవుతుందన్నారు. ఇబ్బందులెదురైతే ధూర్యంగా వాటిని అధిగమించాలని, మనకు ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. దేనైనా ఎదుర్కొనే ధైర్యంతోనే ఎంతటి ఇబ్బందులెదురైనా అధిగమించొచ్చని గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రలోభాలకు ఆకర్షణకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చదువులతోనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. నేను ఇంత గర్వంగా మీముందు మాట్లాడగలుగుతున్నాను అంటే దానికి ప్రధాన కారణం చదువేనని, ఆచదువే లేకపోతే జీవితంలో చైతన్యం లేదన్నారు. మన జీవితం మొత్తం దిగిపోతుంది మనకున్న ఆవకాశం ఎంత చిన్నదైనా కూడా దాన్ని గట్టిగా పట్టుకొని ముందుకు ఎదిగాల్సి బాధ్యత మనకుందని అన్నారు. మహిళలు అవకాశాన్ని బట్టి మహిళలు సైతం అబలకాదు ఆదిపరాశక్తి అని నిరూపించుకోనే సత్తా నేటి మహిళల్లో ఉందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు కలెకర్లుగాను, పోలీస్ కమీషనర్‌లుగా, జిల్లా ఎస్పీలతో పాటు ఎన్నో ఉన్నత పదువుల్లో ఉన్నారు అని గుర్తు చేశారు. బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనికి ఇంత పెద్ద ఎత్తున సహకరించి ముందుకు వచ్చినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులందరిని సీపీ అభినందించారు. అంతకుముందు విద్యార్థులు మరియు మహిళలు జీవితంలో వ్యవహరించాల్సిన తీరు మరియు విద్యార్థినీలు చదువుల్లో రాణింపు, బాల్య వివాహాలు, హెల్మెట్ ఉపయోగం, సైబర్ నేరాలు మొదలైన అంశాలపై మంచి సందేశంతో కూడి ప్రదర్శనలు ఎంతోగానో ఆకట్టుకున్నారు.

## మహిళలకు మంచి విద్యను అందిస్తే

# చైతన్యంతో కుటుంబం, సమాజం బాగుపడుతాయి

**ప్రతి రంగంలో మహిళలు ఉన్నత స్థానంలో నిలవాలి**

**ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

పెద్దపల్లి,మార్చి08(మనం ప్రతినిధి): మహిళలు లేకుండా సృష్టి లేదని, మనం దరికి జన్మనిచ్చే అమ్మకు, మహిళలకు మంచి విద్యను అందిస్తే చైతన్యంతో కుటుంబం, సమాజం బాగుపడుతాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నందన గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి, మహిళా కమీషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాను గుర్తు చేస్తూ, మహిళల విజయాలు సెలబ్రేట్ చేసుకోవడానికి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. 115ఏళ్ల పైగా సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రస్తుత సమాజంలో కొంత వరకు మహిళలకు అవకాశాలు లభిస్తున్నాయని, ఇప్పటికి మహిళల పట్ల వివక్ష ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యద్వారా మహిళా అభ్యున్నతి, అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి మహానీయురాలు సావిత్రి భాయిపూలే మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించారని, విద్యతో సామాజికంగా, ఆర్థికంగా మంచి స్థానానికి చేరుకోవచ్చని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. మహిళలను గౌరవించడం మన బాధ్యతని, ప్రతి పనిలో తను భాగస్వామిగా ఉండి కుటుంబాన్ని ధైర్యంగా నడిపించే మహిళలు సామజంలో సగభాగమని, జీవితాంతం అలసట లేకుండా ఉన్న మహిళల సంక్షేమం, వారి ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద వహించి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. స్థానిక సంస్థళ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా హక్కులు గురించి, చట్టాల గురించి అవగాహన కల్గి ఉండాలని, వివిధ రంగాలలో కృషి చేసిన మమిళలకు సన్మానించడం జరిగిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయులను స్మరించుకోవాలని, భవిష్యత్తులో ఆర్థికంగా సామాజికంగా సమానత్వ దిశగా కృషి చేయాలని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని వంద సంవత్సరాలకు పైగా సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, మొదట హహిళలు మన కోసం మనం నిలబడాలని, మహిళలు తల్లిగా, భార్యగ, చెల్లిగా అనేక పాత్రలు పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు తన ఎదుగుదల గురించి కూడా ఆలోచించాలని, వడ్డి లేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేసి అభివృద్ధి సాధించాలని తెలిపారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న 126మంది మహిళలకు సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా గ్రామీణాధికారి శ్రీధర్, బిసి వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## ఐవిఎఫ్ చికిత్సకు

# డ్రా ద్వారా దంపతుల ఎంపిక

**ఉచిత చికిత్స అందించనున్న రజనీ ఫెర్టిలిటీ సెంటర్**



కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పది మంది దంపతులకు ఉచిత ఐవిఎఫ్ చికిత్సను అందించేందుకు బుధవారం డ్రా ద్వారా ఎంపిక చేశారు. గత నెల 1వ తేదీ నుండి ఈ నెల 8వ తేదీ వరకు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య శిబిరంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న 220 మంది నుండి పది మంది దంపతులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్న రజనీ ప్రియదర్శినిని అభినందించారు. వైద్య రత్న అవార్డు అందుకున్న ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన పది మంది కి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సను అందించడంతో పాటు మిగతా వారికి కూడా అతి తక్కువ ఖర్చులో చికిత్సను అందించనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళ జీవితంలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని, రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. ఇందులో భాగంగా హాస్పిటల్ లో ఉన్న మొత్తం మహిళా సిబ్బందికి పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత మహిళా జనరల్ చెకప్ క్యాంప్ లో సుమారు 180మంది మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు.

## మహిళలకు కెసిఆర్ గొప్ప కానుక

# ఆరోగ్య మహిళా పథకం





కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): మహిళా దినోత్సవం రోజున సిఎం కెసిఆర్ మహిళలకు అందిస్తోన్న మరో గొప్ప కానుక ఆరోగ్య మహిళ పథకం అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బుట్టి రాజారాం కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల కష్టాలు తీర్చేందుకు అనేక పథకాలు తెచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మిషన్ భగీరథ, ఆడపిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించామని, గర్భిణుల కోసం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మి పథకాలు చేపడుతున్నామన్నారు. మహిళలు తాము పడుతున్న ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పుకోవడానికి బిడియ పడుతుంటారని, కొందరు ఆర్థిక ఇబ్బందులు, ఆసుపత్రిలోని మగ డాక్టర్లకు సమస్యలు చెప్పుకోలేక హాస్పిటల్ కు వెళ్ళడమే మానేశారన్నారు. ఇలాంటి వారికోసమే ఆరోగ్య మహిళ పథకమని, ఇందులో మహిళలు సాధారణంగా ఎదుర్కొనే ఎనిమిది రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఇకపై మహిళ వైద్యులతో, మహిళ సిబ్బందితో 'ఆరోగ్య మహిళ' పేరుతో బుధవారం నుండి వంద ఆస్పత్రుల్లో ప్రారంభిస్తున్నామని తెలిపార. ఆసుపత్రుల సంఖ్యను దశలవారీగా పెంచుతామని, ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వంద ఆస్పత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మందులు, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు . సర్జరీలు, ఇతర అడ్వాన్సుడు వైద్య పరీక్షల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు హరీష్‌రావు తెలిపారు. తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్న ఆశయంతో ఈ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య మహిళ ఆస్పత్రుల సంఖ్య పెంచుతామన్నారు. మహిళలంతా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓ సర్వే ప్రకారం 40–50 శాతం మంది మహిళలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వ్యాధి తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు. శ్రీరామనవమి తర్వాత మహిళల కోసం న్యూట్రిషన్ కిట్ పథకం ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే కేసీఆర్ కిట్ ప్రసవించిన మహిళకు ఇస్తున్నామన్నారు. పోషకాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్ గర్భిణులకు ఇవ్వబోతున్నామన్నారు . మహిళలు అడగకపోయినా అనేక పథకాలు కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని, మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన ఆస్పత్రిలో 3.14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య మహిళ ప్రాంగణం, పిసిఒడి, ఫ్యామిలీ ప్లానింగ్ ఇన్ ఫెర్టిలిటీ వార్డ్, 80 లక్షలతో డయాగ్నస్టిక్ రేడియాలజీ, మాతా శిశు సంరక్షణ కేంద్రం మూడో అంతస్తులో 6.25 లక్షలతో ఏర్పాటుచేసిన అదనపు పడకలు, 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాలను మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఆడబిడ్డ కన్నీరు పెట్టుకుంటే అరిష్టమని భావించి, ఆడబిడ్డల ఆరోగ్యం కోసం మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని కరీంనగర్ నుండి ప్రారంభించిన మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆడబిడ్డల రక్షణ సంక్షేమం ఆరోగ్యం కోసం ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచించలేదన్నారు. మహిళా ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని కెసిఆర్ ఆరోగ్య మహిళా పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఇలాంటి పథకం ఇటు దేశంలోనే కాదు ప్రపంచంలోని ఏ దేశంలో కూడా లేదని,గొప్ప గొప్ప పథకాలన్నీ తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, నగర మేయర్ సునీల్ రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్,సుంకె రవిశంకర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు అదరపు గరిమగర్వాల్ జిబి శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవీని మధు చైర్మన్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువెరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సుబ్బండెంట్ రత్నమాల కమిషనర్ సేవా ఇస్లావత్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు



శంకరపట్నం, మార్చి 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, ఆటపాటలతో మహిళలందరూ వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం పల్లె స్వరూప మాట్లాడుతూ మహిళలు గొప్పగా సమాజంలో ఎదగాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మహిళలు చైతన్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద, లక్ష్మి, సునీత, లత, రాజేశ్వరి, రమ్య, పద్మ, రాధిక, రేణుక, సుష్మ మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం

ధర్మపురి,మార్చి 08 మనం న్యూస్ : జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ రాష్ట్రంలో అమెరికా ప్రవాసులకు పెట్టుబ డులకు ఆహ్వానం అందించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని వాటిని అధిగమించడా నికి కృషి చేస్తున్నామని ఈ క్రమంలో ఇండియాలోని తెలం గాణ రాష్ట్రంలో భాగస్వాములు అయితే చాలా సంతోషిస్తామ ని పారిశ్రామిక అభివృద్ధి పెట్టుబడులకు సుస్థిరత విషయాల్లో తెలంగాణ చాంపిచన్గా నిలుస్తుంది అన్నారు. తెలంగాణ స్వర్గధామంగా ఉందని ఈ సందర్భంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కేవలం దిగుమతుల కోసమే రాష్ట్రంలో సుంకం 49 శాతం తగ్గించే దిశగా నడుస్తుందని సేల్స్ సర్వీస్ ఛార్జింగ్ సుదపాయాల కోసం ఇండియాలో గణనీయంగా పెట్టుబడులకు స్వాగతిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా ఉగ్ర నరసింహ స్వామి తెప్పోత్సవము డోలోత్సవం

- హంస వాహనంలో వివరించిన స్వామి వారు
- ధర్మపురిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



ధర్మపురి,మార్చి 08 మనం న్యూస్ : జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సుప్రదసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురిలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళ వారం హోలీ పర్వదినం సందర్భంగా బ్రహ్మపుష్కరిణిలో ఉగ్ర శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి తెప్పోత్సవం, డోలో త్సవం కన్నుల పండుగగా జరిగింది. తెప్పోత్సవం సంద ర్భంగా బ్రహ్మపుష్కరిణికి రంగులు వేసి,విద్యుద్ధీపాలతో అం దంగా అలంకరించారు. ఆలయం నుంచి స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు,భక్తుల గోవిందనామస్మరణ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి కోనేరులో అందంగా అలం కరించిన హంసవాహనంలో ఐదు ప్రదక్షిణలు చేయించారు. భక్తులు అధికసంఖ్యలో వచ్చి తెప్పోత్సవాన్ని తిలకించారు. అనంతరం డోలోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు క్యూలైన్లో స్వామివార్లను దర్శించుకున్నారు. ధర్మపురి సీఐ బిల్లా కోటేశ్వర్,ఎస్సై ఏలూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పెద్దపల్లి ఎంపీ డాక్టర్ వివేక్,డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ,దేవ స్థానం రెనవేషన్ కమిటీ చైర్మన్,ఇందారపు రామయ్య, దేవస్థానం ఈవో శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తది తరులు ఉన్నారు.

## మంథని ఆర్డీవో ఆఫీస్ ముందు

# చందనపూర్ ఎస్సీకాలనీ భూనిర్వాసితుల ధర్నా



రామగిరి,మార్చి 08 మనం న్యూస్ : సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం చందనాపూర్ ఎస్సీకాలనీ నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించడంలో కాలయాపన చేస్తూ ఊరు ఖాళీ చేయమంటున్నారని చందనాపూర్ ఎస్సీకాలనీ నిర్వాసితులు మంథని ఆర్డీవో ఆఫీసు ఎదుట బుధవారం ధర్నా చేసి ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన చందనాపూర్ ఎస్సీకాలనీ 2008 లో సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అప్పటి నుండి తమ ఇంటి స్థలాల పరిహారం పూర్తి మొత్తంలో చెల్లించలేదని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల విషయంలో అనేక మంది పేర్లు మిస్ అయ్యాయని తెలిపారు. సర్వం కోల్పోయిన తమకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా ఊరిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని, ఎస్సీకాలనీకి విద్యుత్,నీటి సదుపాయాలు నిలిపివేస్తామని సింగరేణి అధికారులు హెచ్చరిస్తున్నాట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో పరిహారంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో మిస్ అయిన పేర్లను పరిశీలించి ఇంటి అడుగు స్థలానికి బదులుగా బిట్టువల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో కుటుంబానికి ఒక ప్లాట్ చొప్పున ఇప్పించాలని,అలాగే 18 ఏండ్లు నిండిన యువతి,యువకులకు అక్కేపల్లి,రచ్చపల్లి,అడ్రియాల,లద్నాపూర్ గ్రామాలకు ఇచ్చినట్లుగానే ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు. కాలనీ ఏర్పాటుకు ఒకే చోట స్థలం కొనుగోలు చేశామని,ఆ స్థలానికి అతి సమీపంలో వాగు ఉండటం మూలంగా వర్షాకాలంలో ఆ స్థలం నీట మునుగుతుందని, ఆ స్థలానికి ఆర్ అండ్ బీ రోడ్డుకు సమానంగా మట్టి పోయించాలని,అలాగే విద్యుద్,నీటి సాదుపాయం కల్పించాలని వారు కోరారు. ఈ సదుపాయలు కల్పించిన వెంటనే కాలనీ ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్డీఓకు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకర్,మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు,మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్,వార్డు సభ్యులు రాజు, సంతోష్, గ్రామస్థులు చంద్రయ్య, సునీత,రాజేశ్వరి,కనకమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ తోనే మానవ ప్రగతి

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్,మార్చి 08 మనం న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసి మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బుర్ర శ్రీనివాస్,మహిళ డైరెక్టర్ కల్లేపల్లి రజని లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుర్ర మౌనిక మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్నారని,మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అన్నెడి మహిపాల్ రెడ్డి,డైరెక్టర్లు పొన్నం చంద్రయ్యగౌడ్,గరిగంటి కుమార్‌బాబు,ఒజ్జ సంపత్,బోయిని ముత్యాలు,వడ్కాపురం ఆంజనేయులు, మార్కెట్ కార్యదర్శి సతీష్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

**–మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**
**– కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు దండే వెంకన్న**



మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకన్న పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యురాలు సూపర్డెంట్ రమ,సిబ్బందితో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేసి వారిని ఘనంగా శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలను జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండాల ని,యంత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్రా దేవతా అని ఎక్కడైతే స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పురాణాల్లో చెప్పబడిందని,స్త్రీ లేనిదే సృష్టి లేదని అన్నారు. ఆదరించే అమ్మ అని పిలిపించుకునే అంత గొప్పతనం స్త్రీ జన్మదని ఆచరణలో తెచ్చిపెట్టిందని మానవత్వాన్ని ప్రపంచమంతా చాటిందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదరం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,దాసరి సంపత్,వైద్యురాలు సునీత,తనుజ,సిబ్బంది మధు చౌదరి,ఝాన్సీ,రాధిక,తదితరులు పాల్గొన్నారు.

**ముత్తారంలో....** మహిళలు ప్రతి పనులలో ఆత్మవిశ్వాసలతో ముందుకు సాగాలని అప్పుడే విజయం సాధిస్తారని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన మహిళ దినోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకొస్తే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని, మహిళల విజయం వెనకాల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందని,మహిళల భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీటీంలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు.మహిలా కమిషన్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం కోసం 181 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారని,ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవసరం లేని విషయాలను సోషల్ మీడియాలో చూసి మహిళల జీవితాలను నాశనం





చేసుకోవడం బాధాకరం అన్నారు. అనంతరం మహిళ మండల అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ ముఖ పరిచయాలు లేని వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలను పంపించవద్దని సూచించారు. ప్రతి ముగ్గురు మహిళలలో ఒక మహిళ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. మహిళలు విద్య ఉద్యోగపరంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచులు ఎర్రం శారధ,గాదం స్రవంతి,మహిళా ఎంపీటీసీలు రామగళ్ల పోచమ్మ,బియ్యాని శ్యామల,ఎంపీటీసీ కిషన్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, ఏఎంసి డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి,బొల్లంపల్లి రమేష్,ఓదెలు,బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి మొగిలి,మనలోని మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

**మంథనిలో....** మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎడ్ల పద్మ–బాపు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక మహిళా సభ ఏర్పాటు చేసి మహిళలకు,వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలుగా ముందడుగు వేసి ప్రజలకు సేవ చేసే అదృష్టం పొందాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ,ఉపసర్పంచ్ మోత్కు సంతోష్,వార్డ్ సభ్యులు వేముల రాజేందర్,కల్లేపల్లి సమ్మక్క,భాషవేని సుగుణ, గువ్వల కవిత,కటుకు రమాదేవి,కో ఆప్షన్ సభ్యురాలు కొండ సరోజన,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,అంగన్వాడీ టీచర్లు దాసరి పరిపూర్ణ,దువ్వాసి శారధ, ఆశా వర్కర్లు మంథని సునీత,ఫీల్డ్ అసిస్టెంట్ పల్లె స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురిలో....** బుధవారం మహిళ దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని



ఘనంగా నిర్వహించుకున్నారు. రేణికుంట లావణ్య గృహం జక్కు పద్మ 11వ కౌన్సిలర్ సభ్యురాలను సన్మానించారు. మహిళలందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఇటీవల వైశ్య సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన జక్కు పద్మను మహిళలందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ గ్రూప్‌ల సభ్యులు పాల్గొన్నారు.

**రామగిరిలో....** బుధవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని సింగరేణి సేవా ఆధ్వర్యంలో జెయన్టియు సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. జెయన్టియు విద్యార్థినులు,సేవా సభ్యులు,కార్మిక కుటుంబ సభ్యులు,మహిళ క్లబ్ సభ్యులు, సింగరేణి ఉద్యోగినులు దాదాపు 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఆర్జీ–3,ఏపిఏ సేవా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడ మహిళతోనే ప్రారంభం, మహిళ సహకారంలేనిదే ప్రగతి శూన్యం,ఆకాశంలో సగం నువ్వు అంటూ మహిళలను ఆకాశానికెత్తేసారు. కానీ వాస్తవంలో మహిళ పురోగమించవలసిన విషయాలెన్నో ఉన్నాయి. గతం కంటే నయం,అంతే గాని సంపూర్ణ స్వేచ్ఛ వారికిలేదు. భార్యగా సమానబాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగినిగా గృహిణిగా అధికంగా పనిచేస్తున్న మహిళను గౌరవించాలి. సపోర్ట్ చేయాలి. అప్పుడే మన సమాజం ముందడుగేసి ప్రపంచంలో మనదేశ పేరు నిలుపుతుంది. ధైర్యంతో చాకచక్యంతో పిల్లలను పురోభివృద్ధి చేయాలి అని తెలిపారు. ఆటలు ముగ్గులు పోటీలలో విజేతలకుబహుమతులందించారు. తరువాత మహిళలు కల్చరల్



కార్యక్రమాలు బృందనృత్యాలు చేసారు. ఈ కార్యక్రమంలో విజయ వెంకటేశ్వర్లు,నాగరాజకుమారి ప్రగతి విద్యాసంస్థలు,ప్రొఫెసర్ సుమతి,కంది రమ్య,టిబిజికెయస్ తదితరులు పాల్గొన్నారు.



**ంకాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో..**
**ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద, పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల మాతృమూర్తులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థుల మాతృమూర్తులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిండ్రులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో....** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని సాయి అంజన ఫంక్షన్ హాల్‌లో బుధవారం అసంఘటిత శ్రామిక మహిళా కార్మిక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలు సమాజంలో అణచివేతకి గురవుతున్నారని అన్నారు. దేశం లో అసంఘటిత రంగంలో అనేక మంది మహిళలు పని చేస్తున్నారని వారికీ సరియైన జీతం,ఉద్యోగ భద్రత లేదని అలాంటి కార్మికుల కోసం ప్రభుత్వం ఈ శ్రామ్ కార్డు ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ శ్రమ్ కార్డు ని అప్లయ్ చేసుకొని కార్డు వల్ల కలిగే ప్రయోజనాలు అందుకోవాలని కోరారు.కరోనా కాలం లో అందరికంటే ఎక్కువ ఇబ్బందులు పడ్డది అసంఘటిత కార్మికులేనని,ఆ సమయంలో పని దొరుకక చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో పలు రంగాల మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్,అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కోటేశ్వరరావు,మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య,అసంఘటిత మహిళా కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అరికిల్ల స్రవంతి,కో కన్వీనర్ స్వప్న,జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు,మెప్మా, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్‌లో అలరించిన వీడ్కోలు సమావేశం

## ఉత్సాహాన్ని నింపిన స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ట్ వ్యాలర్ -2023




సుల్తానాబాద్,మార్చి 08 మనం న్యూస్ : విద్యార్థులు సమాజంలో ఉన్నత లక్ష్యాలు సాధించి ముందంజలో ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆల్ఫోర్స్ వ్యాలర్ -2023 వేడుకలు (పదవతరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం) ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను కేవలం తరగతి గదికే పరిమితం చేయకుండా విశ్లేషణ చేసి సాధన చేసి సమాజంలో అమలుపరచేటట్టుగా కృషిచేసి ఇతరులకు ఆధర్శంగా నిలవాలని సూచించారు. చిన్నతనం నుండి ప్రతి ఒక్కరు కూడా లక్ష్యాల గురించి తెలుసుకోవాలని వాటిని సాధించే పద్ధతులను తెలుసుకొని ఏర్పరచుకున్నటువంటి వాటిని సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. నేడు మన భారతదేశంలో ఎంతోమంది విద్యార్థులు కఠోర శ్రమతో,దృఢ నిశ్చయంతో పుస్తకాలను చదువుతూ కొత్త విషయాలను తెలుసుకుంటూ నూతన ఉరవడిని సృష్టిస్తున్నారని గుర్తు చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థికి సామర్థ్యం దానికి తోడుగా తెలివి ఉందని,వీటిని ఎవరు కల్పించారని కేవలం వ్యక్తిగత శ్రద్ధతో ఏకాగ్రతతో పొందుతారని అన్నారు. పాఠశాల స్థాయిలో నేర్చుకున్నటువంటి విషయాలు,అందించినటువంటి విద్య భావితరాల మీద ప్రభావం చూపెడుతుందని తెలుపుతూ తెలుసుకున్న వంటి విషయానలు సరియైన రీతిలో ఉపాధ్యాయుల మార్గదర్శకమున వారి యొక్క అనుభవాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా మంచి పేరుని తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నేటి తరుణంలో చాలామంది విద్యార్థులు అతి చిన్న వయస్సులోనే సంచలనాలకు నాంది పలకడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఎత్తున కర్మాగారాలను స్థాపించి డబ్బులు సంపాధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులందరూ కూడా వ్యసనాలకు బానిసలు కాకుండా చక్కటి విద్యను అందించిన ఉపాధ్యాయుల ఆశలకు అనుగుణంగా కృషి చేసి ఘన విజయాలను వైపు అడుగులు వేయాలని,రాబోయే పరీక్షల్లో జాతీయస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తి పథకాన్ని రెపరెపలాడించాలని అభిలాషించారు. ఉత్తమ విద్యను అందించిన డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులు శాలువా,గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. తోటి ఉపాధ్యాయులకు కూడా జ్ఞాపకం ప్రధానం చేసి గురుభక్తిని చాటుకున్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్ చదువుదామా మళ్లీ మళ్లీ స్నేహితుడా సెలవా మరి నీకు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో పోషకాహారం లభిస్తుంది

### - కేవీకె శాస్త్రవేత్తలు



రామగిరి,మార్చి 08 మనం న్యూస్ : చిరుధాన్యలతో పోష్టికాహారం లభిస్తుందని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు భీమీశెట్టి భాస్కరరావు (ఉద్యానవన) ,టి.నవ్యారావు(గృమ విజ్ఞాన)ల అన్నారు. బుధవారం రత్నాపూర్ రైతువేదికలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంపై మహిళలకు అవగాహన సదస్సును సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చిరుధాన్యాలు అయిన జొన్నలు,సజ్జలు,కొఱ్ఱలు,వరిగెలు,రాగులు వంటివి పోషకవిలువలలో దాదాపు గోధుమలతో సమానమన్నారు. మాంసకృత్తులు దాదాపు 10 శాతం బరువును కలిగి ఉంటాయని,ఎక్కువ పీచుపదార్థాలు కలిగి ఉంటాయి కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు,మధుమేహ వ్యాధి గ్రస్థులకు చాలా మంచివన్నారు. అంతేకాక చిరుధాన్యాల వలన పిల్లలకు,వృధ్ధులకు కావలసిన పోషకాలు ఎక్కువగా లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి శిక్షకులు పాయల పద్మ, ఎండి. ఆషీఫాబేగం,ల్యాబ్ టెక్నీషియన్,వినాయక్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీరామాలయ ప్రతిష్ట మహోత్సవం



కరీంనగర్, మార్చి 8 (మనం న్యూస్): స్థానిక రామచంద్రపురం కాలనీలోని దేవుళ్లపురిలో పంచముఖ హన్మదీశ్వర స్వామి సన్నిధిలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు నమిలకొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం నుండి విష్వక్సేన పూజ, పుణ్యావాచనం, అంకురార్పణ, అఖండ దీప స్థాపన, అగ్ని ముఖం, చతుస్థానార్చన, మంటపారాధన, స్వాములకు 27 కళశాలతో అభిషేకం పూర్ణహుతి, జలాధివాసం, మంగళ నిరాజన మంత్రపుష్పములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నమిలకొండ రమణాచార్యులు, రామకృష్ణమాచార్యులు, తిరువరంగం భరత్ స్వామి, కొదమగుళ్ల వెంకటరమణాచారి, గోవర్ధన రాఘవాచార్యులు, చిట్యాల భరత్, శేషం నవీన్ కుమార్ ఆచార్యులు, మొదలగు పండితులు ఆలయ అర్చకులు కూర్మాచలం రామాచార్యులు, ఆలయ నిర్వహకులు కంకణాల విజయలక్ష్మి, భాస్కర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి , ముంజం సతీశ్, ఇనుకొండ జితేందర్ రెడ్డి, బోయినపల్లి పెర్మా రావు, జూపల్లి సంపత్, వెన్నం రాజిరెడ్డి, మంచికట్ల వెంకటేశ్వర్లు, ఇండ్ల తిరుపతి, చెర్లకొల రామకృష్ణ రెడ్డి, శ్రీ వారి సేవకులు, మహిళలు, భక్తులు పలు ప్రాంతంలో నుండి అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. శుక్రవారం ప్రతిష్ట మహోత్సవం సీతారామ కళ్యాణ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, మార్చి 8 (మనం న్యూస్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కొత్తపల్లిలోని సాయి అంజన ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేష్ బాబు, కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, కార్మిక సంఘం నాయకులు సామ్రాజ్యం, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడు యాత్రను విజయవంతం చేయాలి



ధర్మపురి,మార్చి 08 మనం న్యూస్ : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల జనవరి 10న నిర్వహిస్తున్న యాత్రను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జగిత్యాల జిల్లాకు వచ్చే సందర్భంలో కొత్త బస్టాండ్ సర్కిల్లో బహిరంగ సభ ఉంటుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజేష్,శ్రావణ్,రఫీ, ఉద్దీన్ ,సత్యనారా యణ, శ్రీహరి,బుచ్చిరెడ్డి,బాలగౌడు,పురం శెట్టి,మల్లేశం,ఖమ్మం గాడి గణేష్;దూడ గణేష్,లక్ష్మణ్,రాకేష్,సురేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామగిరి ఎంపీపీపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షునికి ఫిర్యాదు

### పార్టీ నుండి సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి



రామగిరి,మార్చి 08 మనం న్యూస్ : రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క ఆమె భర్త కొంరయ్యలపై మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క,ఆమె భర్య కొమురయ్యలు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ పార్టీని విచ్చన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, అందులో భాగంగా ఈ నెల 4న మంతని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌పై నిరాధారమైన అసత్య, నిందారోపణలు చేస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సొంతపార్టీలోనే ఉంటూ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతిష్టాను,అటు బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసి తద్వార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు లబ్ధిచేయడానికి కుట్ర పన్నారని, ముందు ముందు వీరి వ్యవహార శైలితో బీఆర్ఎస్ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వారిని విచారణకు పిలిచి వారు పేర్కొన్న వాయిస్ రికార్డులు ఏమున్నాయో పరిశీలించి,సొంత పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేయడానికి కుట్ర పన్నుతున్న వారిద్దరికి తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి వెంట ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దామెర శ్రీనివాస్ ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండ కెసిఆర్

### నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

గంభీరావుపేట, మార్చి 8 (మనం న్యూస్):ఏ ప్రభుత్వము అమలు చేయని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబార్‌ల పేరిట ఆర్థిక సహాయాన్నందిస్తూ పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. బుధవారము గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా బిఆర్ ఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో తల్లిదండ్రులకు భారం తగ్గించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి పథకం అమలు పరిచి ప్రతి కుటుంబానికి నేనున్నాను అన్న భరోసా కల్పిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం అందించే డబ్బులు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుతారి బాలరాజ్ లతోపాటు లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికురాలికి ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల, మార్చి 8 (మనం న్యూస్): సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు పెద్ద బోనాలకు వచ్చిన పారిశుద్య కార్మికురాలు గడ్డం లక్ష్మిని ఆ వార్డు మహిళా నాయకులు బుధవారం మహిళ దినోత్సవం సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద బొనాల గ్రామ పంచాయితీ మాజి వార్డు సభ్యురాలు కాంభోజ పుష్పలత, మహిళ సంఘం లీడర్ బైరగొని రేణుక, మహిళ సంఘం నాయకురాలు బైరగొని నాగరాణి, బైరగొని ప్రేమలత, శామపర్వీన్, కాంభోజ శకుంతల, నక్క దివ్య, కాంబోజ రాజవ్వ, బండి జనవ్వ, ఎగోలం చంద్రవ్వ, సామాల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.